తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
గురువారం
20 ఫిబ్రవరి 2025
పేజీలు : 8

# పెద్దగట్టుకు పోటెత్తిన భక్తులు

- కొనసాగుతున్న జన జాతర
- ఘనంగా నెలవారం
- కేసారంకు దేవర పెట్టె తరలింపు
- నేటితో ముగియనున్న లింగమంతుల స్వామివారి జాతర





సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ఈ నెల 16 నుండి ప్రారంభమైన జిల్లా కేంద్రం సమీపంలోని దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల వారి జాతర ఘనంగా కొనసాగుతుంది. స్వామివారి దర్శనానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు. లింగమంతుల స్వామి వారి జాతరలో భాగంగా బుధవారం నెలవారం నిర్వహించారు. దేవరపెట్టెను కేసారం గ్రామానికి తరలింపుతో పాటు మకర తోరణం తొలగింపు కార్యక్రమాన్ని నెలవారం వేడుకలలో నిర్వహించారు. అనంతరం గత ఆదివారం అర్ధరాత్రి పెద్దగట్టుకు చేరిన దేవర పెట్టెను జిల్లా కేంద్రం సమీపంలోని కేసారం గ్రామానికి తీసుకువెళ్లారు.అనంతరం మరలా రెండేళ్ల తర్వాత జరగనున్న జాతరకు తీసుకురానున్నారు.నేటితో పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతర ముగియనుంది.



# సమస్యలకు నిలయంగా రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి




- మరుగుదొడ్లలో దర్శనమిస్తున్న మద్యం సీసాలు
- నిండిన మరుగుదొడ్లను శుభ్రపరిచే నాధుడే కరువు
- మురికి కూపంగా మారిన డ్రైనేజీ..
- పందుల స్వైర విహారం
- గర్భిణీ స్త్రీలకు డెలివరి చేయకుండా ఇతర ప్రాంతాలకు పంపిస్తున్న వైనం
- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి పరిశీలన

**రామన్నపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** సమస్యలకు నిలయంగా రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి మారిందని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్,డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారండివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో సర్వే నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ లో 24 మంది డాక్టర్లకు గాను కేవలం ఎనిమిది మంది డాక్టర్లు మాత్రమే ఉన్నారని,కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కూడా లేదని,గర్భిణీ స్త్రీలు డెలివరీ కోసం వస్తే సరైన



సదుపాయాలు లేవని వేరే హాస్పటల్ కి వెళ్లాలని పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిని పరిశీలిస్తున్న క్రమంలో మరుగుదొడ్లలో తాగిపడేసిన మద్యం సీసాలు, మరుగుదొడ్లు నిండిపోయి మురికి నీరు బయటికి వస్తున్న కనీసం పట్టించుకోవడం లేదని,ఆసుపత్రి డ్రైనేజీ మొత్తం బయటికి వెళ్లకుండా ఆసుపత్రిలోనే ఉండటం వల్ల పందులు,కుక్కలు, స్వైర విహారం చేస్తూ ఆసుపత్రి మిగతా7లో




# సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి

- సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కులకోసం పోరాడాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** అనాధలు, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితానికి భరోసా కల్పించిన లంబాడా గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవిఅని ఆయన అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన వేడుకలకు కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లు ముఖ్య అతిధులు గా హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మిగతా7లో

# వ్యవసాయ కూలీలను, పేదలను మోసం చేయడం పాలకులకు పరిపాటిగా మారింది

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 (జనంసాక్షి) : కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలవడానికి వ్యవసాయ కూలీలకు, పేదలకు అనేక వాగ్దానాలు ఇచ్చి, సంక్షేమ పథకాలు ప్రకటించి ఎన్నికల్లో గెలిచిన తర్వాత వాటిని అమలు చేయకుండా కూలీలను, పేదలను మోసం చేయడం పాలకులకు పరిపాటిగా మారిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ విమర్శించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడతామని చెప్పి మొన్న ప్రకటించిన బడ్జెట్లో సంక్షేమ రంగంతో పాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా నిధులు తగ్గించారని అన్నారు. ఉపాధి హామీకి 2.5 లక్షల వేల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు.




ఇప్పటికే దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పెద్ద ఎత్తున కూలీలను తగ్గిస్తూ పనులు కలిపించడం లేదని, చేసిన పనికి వారం వారం వేతనాలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా తగిన నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు , పట్టణ కేంద్రాలలో ఉపాధి హామీని అమలు చేస్తామని, ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, దళితులకు 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని సూచించారు. వ్యవసాయ కూలీలు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ వెంటనే ఉపాధి హామీ పనులు ప్రారంభించి పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు , జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య , జూకంటి పౌల్ , జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి , బోయ యాదయ్య , కొండపురం యాదగిరి , మాని సాలయ్య , రాపోతు పద్మ , జాలపు లక్ష్మి , చక్కిల్ల ఉపేంద్ర పాల్గొన్నారు.



## అంగరంగా వైభవంగా నెలవార ఘట్టం

### శివమెత్తిన శివశత్తులు,కేసారంకు దేవరపెట్టె తరలింపు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి ఐదు రోజుల జాతరలో భాగంగా నాలుగోవ రోజు బుధవారం నెలవారం చేశారు.మూడవ రోజు చంద్రపట్నం వేసి లింగమంతుల స్వామి వారికి, మాణిక్యమ్మ దేవి వారికి కళ్యాణం జరిపించగా నాలుగవ రోజున నెలవార పట్నం మీద లింగమంతుల స్వామి, చౌడేశ్వరి అమ్మవారికి సంప్రదాయ పద్ధతిలో మెంతబోయిన వెంకన్న,మున్నా సందీప్ బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యంను యాదవ పూజార్లు సమర్పించారు.స్వామివారిని నాలుగు రోజులుగా లక్షలాది మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారికి దిష్టి తగలకుండా చౌడేశ్వరి అమ్మవారి ముందు జంతుపూజ చేయటంతో నెలవారీ ఘట్టం ముగిసింది. అనంతరం దేవరపెట్టెను దురాజ్ పల్లి నుండి శివ సత్తుల విన్యాసాలతో, బేరిల చప్పులతో, ఓలింగా... నామస్మరణాలతో యాదవ పూజారులు కేసారంకు తరలించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ , యాదవ పూజార్లు, కుల పెద్దలు, దేవాలయ కమిటీ పాలకవర్గం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించాలి: చావ రవి

హుజూర్ నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి): ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ, నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సిరెడ్డి గెలిస్తే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్ నగర్, మఠంపల్లి మండలాల్లోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. అనంతరం హుజూర్ నగర్ టిఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జివిఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు




చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు జెట్టి కమల, జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, సీనియర్ యుటిఎఫ్ నాయకులు చెన్న సైదులు, బాల సైదిరెడ్డి, మండలాల నాయకులు శ్రీమన్నారాయణ, చిరంజీవి, గోవింద శీను, వడ్లానపు రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, చిక్కుళ్ళ గోవిందు, రేపాకుల రామకృష్ణ, లక్ష్మీకాంత్, శ్రీనివాసరెడ్డి, ప్రవంతి, జ్యోతి, కిరణ్ బాబు,చంద్రశేఖర్, సైదులు పాల్గొన్నారు.

# బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

### మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్ట%శీ% పురుషోత్తం పటేల్

హుజూర్ నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) : రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కన్వీనర్ సర్దార్ పురుషోత్తం పటేల్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో టౌన్ హాల్లో మున్నూరు కాపు సంఘం కో- ఆర్డినేటర్ మాజీ ఎంపీపీ పాలేటి రామారావు అధ్యక్షతన మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపుల ప్రాధాన్యతను తగ్గించేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. 2014 ఎన్నికల కన్నా ముందు తెలంగాణలో మున్నూరు కాపులు 28 లక్షల మంది ఉండగా నేడు చేపట్టిన కులగనలలో కేవలం 13 లక్షల మందిని మాత్రమే చూపెట్టి కాపులను అణిచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనుల రాజ్యాధికారమే మున్నూరు కాపుల లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. త్వరలో జరగనున్న టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజనులందరూ పూల రవీందర్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో రాజ్యాధికారమే లక్ష్యంగా బడుగు బలహీనవర్గాల ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బహుజనులందరూ నిరంతరం పోరాటం చేశారని అన్నారు. రాజ్యాధికార ప్రయత్నంలో రెండో వర్గంగా ఉన్న మున్నూరు కాపులను బలహీనపరిచేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల సిద్దేశ్వర్, పర్వతపు సతీష్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, ఆకుల రాము, కాల్వ శ్రీనివాసరావు దూళిపాల శ్రీనివాస్, రామిశెట్టి రాము, రాయల వెంకటేశ్వర్లు, కాల్వ పెద్ద



వెంకటేశ్వరరావు, కొట్టు శేఖర్, కొట్టు మోహన్రావు, కొట్టు లక్ష్మీనారాయణ బాబు, మేకల సైదయ్య, వెంకన్న, బండి నాగేశ్వరరావు, గణిపి శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి లో వైరా ఏసిపి రెహమాన్..



**పెనుబల్లి, ఫిబ్రవరి 19(జనంసాక్షి):** పెనుబల్లి మండలం నీలాద్రి అటవీ ప్రాంతంలో వానరాలకు అరటి పళ్ళు వేస్తున్న వైరా ఏసీపి రెహమాన్, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రెహమాన్ నీలాద్రిని దర్శించుకున్నారు, అనంతరం నీలాద్రి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న వానరాలకు ఆయన అరటిపళ్ళు అందించారు.

## మల్లేశ్వరరావు వైద్యానికి 35 వేలు అందజేత

### వసుధ ఫౌండేషన్, వ్యాపార వర్గాల సహకారంతో..

**భద్రాచలం ఫిబ్రవరి 19 (జనంసాక్షి)**
చర్ల రోడ్డులోని పుల్కాలు అమ్ముకొని జీవిస్తున్న మల్లేశ్వరరావు అనే వ్యక్తి బ్రెయిన్ కి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ బాధ్యులు శ్రీనివాసరాజు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కార్యదర్శి కంభంపాటి సురేష్ కుమార్ స్పందించారు. వసుధ ఫౌండేషన్ తరపున 20 వేలు, వ్యాపార వర్గాల తరపున 15 వేల రూపాయలు. మొత్తం 35 వేల రూపాయలు బుధవారం మల్లేశ్వరరావు భార్య లక్ష్మి కి ఫోన్ పే ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ బాధ్యులు శ్రీనివాస్ రాజు, పీవీ సత్యనారాయణ, షరీఫ్ , ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కార్యదర్శి కంభంపాటి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 19 ( జనంసాక్షి ) :**
నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. కొండమల్లేపల్లి మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ రావుల అంజయ్య యాదవ్ కుమారుడు రావుల విజయ్ తన్విక శ్రీ వివాహం విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బుధవారం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది ఈ వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, ముత్యాల సర్వయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పంగ మల్లయ్య యాదవ్, బోడ యాదయ్య, ఆదిరాల రాము, మాజీ ఎంపీటీసీలు బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, కిన్నెర హరికృష్ణ, పంగ యాదయ్య, నీలం శ్రీనివాస్ యాదవ్, గంధం సురేష్, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, మంగ్య నాయక్, హౌస్ ప్లానర్ షేక్ ఫయాజ్, పంగ చిన్న కొండయ్య, గెలమోని నరేష్, సాయి, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా యడ్లపల్లి వెంకట నరసయ్య..

### పార్టీకి చేసిన సేవలకు దక్కిన పదవి

### నరసయ్యను అభినందించిన గొండ్రియాల గ్రామస్తులు



**కోదాడ,జనం సాక్షి:**
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన యడ్లపల్లి వెంకట్ నర్సయ్య ఎన్నికయ్యారు. ఈమేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకట నరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా వెంకట నరసయ్య మాట్లాడుతూ... పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషిచేయనున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి అన్ని వర్గాల ప్రజలు, పార్టీ శ్రేణులు కలిసి వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన... జిల్లా అధ్యక్షులు శ్రీలత రెడ్డి, నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి ,కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, అక్కిరాజు యశ్వంత్ ,కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, అంజి యాదవ్, చింతకుంట్ల సతీష్, ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి, సిద్దయ్య, లింగయ్య , యడ్లపల్లి రామారావు, జల్లా నరసింహారావు కి అభినందన తెలిపారు.



## ప్రశంస పత్రాన్ని అందుకున్న కొమ్ము జోహార్..

**తుంగతుర్తి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)**
మండల పరిధిలో అన్నారం గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్ బుధవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యం లో నిర్వహించిన "యువక్రాంతి బునయాది" ప్రశంసా పత్రం అందుకున్నాడు. కాంగ్రెస్ శిక్షణా కార్యక్రమం చివరి రోజు ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎంపీ మధు యాస్కీగౌడ్, తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఇంచార్జి సురభి చేతుల మీదుగా హైదరాబాదులో ప్రశంసాపత్రాలు అందుకోవడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు ..

## మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పది



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి):**
ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ వారోత్సవాలలో భాగంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు హుజూర్ నగర్ లోని ఎమ్ డి ఆర్ పాఠశాల, శ్రీ చైతన్య పాఠశాలలో జీవపరిణామ సిద్ధాంత ఆవశ్యకతను సూర్యాపేట జిల్లా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు పివి దుర్గాప్రసాద్ విద్యార్థులకు సవివరంగా వివరించారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని ఎన్నో యుగాల నుంచి వస్తున్న మార్పులు అన్నిటికీ కూడా సైన్సే కారణమని విద్యార్థులకు తెలియజేశారు. జీవం ఎన్నో ఏళ్ల కిందట ఏర్పడిందని అది తదనంతరం పరిణామం చెందుతూ ఈ విధంగా మానవుని రూపంలో, మిగతా జీవులలో కూడా క్రమేపి పరిణామం చెందుతూ ఉన్నత క్రమానికి చేరుకున్నదని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి రంగంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని దానిని వినియోగించుకొని విద్యార్థులు సైన్స్ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలబోలు భూపాల్ రెడ్డి, పి. వెంకట్, రమణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.



పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కొండమల్లేపల్లి మండలం మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.పల్లి మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి,నాయకులు కాసర్ల వెంకటేశ్వర్లు,గోర్ల శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యాయులు,విద్యార్థినిలు మరియు కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.
జనంసాక్షిపి.ఏ.పల్లి




## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై

# వామపక్షాల నిరసన

**టేకులపల్లి, ఫిబ్రవరి 19(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, కార్మిక, కర్షక, పేద ప్రజలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో వామపక్షాలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి గుగులోతు రామచందర్, సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, చంద్రన్న వర్గం నాయకులు బానోతు ఊక్లా, మాస్ లైన్ మండల నాయకులు జరుపుల సుందర్ లు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని,భీమా రంగంలో 100% ఎఫ్డిఐ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకంనకు 50% నిధులు కేటాయింపులు పెంచి పట్టణాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.వైద్య,విద్యా రంగాలకు జీడీపీ 3 శాతం చొప్పున కేటాయించాలని, ఎస్సీ,ఎస్టీ రంగాల కు, మహిళ,శిశుసంక్షేమ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.కార్పోరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక వర్గానికి,ప్రజలకు వ్యతిరేక మైన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను ప్రజలు ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ్య నాయక్, గుగులోత్ రామచందర్, ఇఫ్టు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు నోముల భానుచందర్, తోటకూరి సతీష్,భూక్య నర్సింగ్, ఏనుటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందేనా..?

- కాగితాలకే పరిమితమైన సంక్షేమ పథకాలు
- ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు మరియు నూతన పెన్షన్ల కొరకు లబ్ధిదారుల ఎదురుచూపులు..!
- గ్రామాలలో ప్రజలు చాలా వరకు రేకుల ఇండ్లు మరియు పూరి గుడిసెలలో మగ్గుతున్నారు.



**పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**
పి.ఏ.పల్లి మండలం వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మరియు ఇతర సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులు ఎదురుచూపులు చూస్తున్నారు.ప్రజా పాలనలో భాగంగా మండల వ్యాప్తంగా ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,పెన్షన్ మరియు ఇతర సంక్షేమ పథకాల కొరకు ప్రజలు భారీ ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినప్పటికీ అర్హులకు సంక్షేమ పథకాలు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి అనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇటీవల గ్రామ పంచాయతీలలో ప్రజా పాలనలో భాగంగా లబ్ధిదారుల పేర్లు తూతూ మంత్రంగానే చదివి అధికారులు చేతులు దులుపుకున్నారు.కొంతమంది దరఖాస్తుదారులు సైతం లిస్టులో తమ పేర్లు ఎందుకు లేవని అధికారులను నిలదీశారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల ఎంపిక ప్రక్రియలో భాగంగా పైరవికారులకు కాకుండా సంక్షేమ పథకాలు నిజమైన అర్హులను ఎంపిక చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.మరి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేనా..?

# పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



**కూసుమంచి, ఫిబ్రవరి 19 ( జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఖమ్మం పార్లమెంటు సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుక తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ బాధ్యులు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి రఘురాం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆఫీజ్ యుద్దీన్, సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ జూకూరి గోపాలరావు, తెలంగాణ రాష్ట్ర మండల పరిషత్ సభ్యుల మాజీ చైర్మన్ కొమురెల్లి ఆలింగా గోవిందరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, మండల పరిషత్ మాజీ సభ్యులు మాదాసు ఉపేందర్, మండల కాంగ్రెస్ నాయకులు మారోజు భీష్మాచారి, అర్వపల్లి నరేందర్, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి రామ్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, పెంద్ర అంజయ్య, కంచర్ల లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## కల్లూరు మండలంలో ఘనంగా ఖమ్మం ఎంపీ

# రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు

**కల్లూరు ఫిబ్రవరి 19(జనంసాక్షి)**
కల్లూరులో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం కోలాహలంగా నిర్వహించారు. కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్లో అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి ఎంపీ రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.

**మంత్రి స్వగ్రామం నారాయణపురంలో**

**ఘనంగా రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు..**

కల్లూరు మండల పరిధిలోని నారాయణపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు., కల్లూరు, నారాయణపురం గ్రామాల్లో జరిగిన ఎంపీ రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,యాసా శ్రీకాంత్, నోటి కృష్ణారెడ్డి, ధారారంగా (కాంగ్రెస్ రంగా) పొన్నూరు వెంకటేశ్వరరావు, బొల్లం ఉపేందర్ గౌడ్, లింగన్న బోయిన పుల్లారావు,తమ్మిశెట్టి దుర్గారావు, రాజబోయిన శీను,తండు రాములు, మట్టా రామకృష్ణ, బొల్లం రామారావు, భాగం ప్రభాకర్ , పసుపులేటి శ్రీనివాసరావు,బానోతు లాల్ సింగ్, బాల, భైర్ల కాంతారావు, తోట సుబ్బారావు, బుర్రి వీరయ్య, బొల్లె పోగు రవి,తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం

## బిజెపి మండల అధ్యక్షులు శంభు నాయక్

**టేకులపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా తమ ఖాతాలో వేసుకుని ప్రచారాలు నిర్వహిస్తున్నందున బిజెపి కార్యకర్తలు, నాయకులు సైనికుల్లాగా పని చేస్తూ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్దామని బిజెపి మండల అధ్యక్షులు తేజావత్ శంభు నాయక్, ప్రధాన కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్ లు పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలోని సేవాలాల్ ఆలయ ఆవరణంలో బుధవారం జరిగిన పార్టీ మండల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా టేకులపల్లి భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయి మండల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు ధారావత్ బాలాజీ నాయక్, గిరిజన మండల అధ్యక్షుడు బానోతు లక్పతి నాయక్,యువ మోర్చా మండల అధ్యక్షుడు బానోతు వినోద్ కుమార్, ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు కానువాల జమాల్, రాయల అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో నిర్మించబోయే సమీకృత గురుకుల భవనాలను

# అనువైన స్థలంలో నిర్మించాలి

## అజ్మీర బావ్ సింగ్ నాయక్

**ఇల్లందు ఫిబ్రవరి19 జనంసాక్షి:**
ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీరా బావ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించబోయే ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ.. సమీకృత గురుకులాల కొరకు ప్రభుత్వం స్థల సేకరణ చేయదలచినారని మా దృష్టికి వచ్చిన కారణం చేత అట్టి స్థల సేకరణకు అనువైన ప్రాంతంగా మా రొంపేడు (గేట్) ప్రాంతాన్ని ఎంచుకొని మా ప్రాంత ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ...పిల్లలను మంచి చదువులతో భవిష్యత్ తరాలకు బాటలు వేసేలా చేయాలని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు.. చాంద్ పాషా, మునుగంటి శివ, బాణోత్.బిచ్చు...తదితరులు పాల్గొన్నారు.



# మనువాదుల గుండెల్లో సింహ స్వప్నం..

## మూల భారతీయుడు, బహుజన పాలకుడు, గొప్ప మానవతావాది చత్రపతి శివాజీ

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బుధవారం చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులతో కలిసి భువనగిరి పట్టణంలో చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శూద్ర కులములో జన్మించిన శివాజీ పదహారేళ్ల వయసులోనే తన నైపుణ్యంతో యోధునిగా అనేక యుద్దాలలో విజయకేతనం ఎగురవేసి మరాఠా సామ్రాజ్యాన్ని నిర్మించారని అన్నారు.



చింతపల్లిలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకోని చింతపల్లి మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ, శోభాయాత్ర ను శివాలయం నుండి ఎక్స్ రోడ్ వరకు భారీ బైక్‌ర్యాలీ, శోభాయత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు ముందుగా దేశ భద్రతకు పాటు పడుతూ దేశ హితం కోసం ముందు కెళ్లాలన్నారు.



నల్లగొండ జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ లో శివాజీ జయంతి ని ఘనంగా నిర్వహించారు.జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వేడుకలలో ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి కొలనుపాక రవికుమార్,సహాయ అధ్యక్షుడు దోసపాటీ శ్రీనివాస్,కోశాధికారి పోలోజు నాగేందర్ లు శివాజీ నగర్ చౌరస్తాలో ఉన్న శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శివాజీ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆరెకుల రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగంపల్లి శ్యామ్ పాల్గొని పరిపాలనలో భారతదేశ రాజులలో అగ్రగన్యుడుగా నిలిచాడు.



చిట్యాల పట్టణంలో ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్ లో అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చిత్రపటాల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరము ఏపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యార శేఖర్ మాట్లాడుతూ మహారాష్ట్రలో బహుజన రైతు రాజ్య స్థాపకుడైన శివాజీ మహారాజును తన పాలనలో అనేక రైతు అనుకూల విధానాలు అమలు చేశాడు.



మోత్కూరు పట్టణ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ వేడుకలు నిర్వహించారు.



నేరేడుచర్ల చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మర్రిగూడ హిందూ ధర్మ రక్షకుడు, స్వరాజ్య స్థాపకుడు, గోధర్మ పోషకుడు అని యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు,మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లిలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంతోష్ యాదవ్ ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవాని అమ్మవారి ఆశీస్సులతో ఖడ్గాని ధరించి సమ సమాజ స్థాపనకు కృషి చేసిన బహుజన చక్రవర్తి అని కొనియాడారు.



## అహింసా సిద్ధాంత ఆచరణలో చూపిన

# మహోన్నతుడు సేవాలాల్

### కారేపల్లిలో ఘనంగా సేవాలాల్ జయంతి

**కారేపల్లి, ఫిబ్రవరి19(జనంసాక్షి) :**
అహింసా సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన ఆచరణవాది సంతు సేవాలాల్ మహారాజ్ అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లిలో సంతు సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి బోగ్ బండారో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుగా ప్రకటించి అధికారికంగా నిర్వహించటం హర్షనీయమన్నారు. జాతిని ఐక్యం చేసి హక్కులకోసం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సేవాలాల్ అని అన్నారు. ఆయన చూపిన మార్గం అనుసరనీయం, ఆచరనీయమన్నారు. అంతకు ముందు సేవాలాల్ వేడుకవద్దకు గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా చేరుకున్నారు. బంజార సంప్రదాయ నృత్యం గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో లైవ్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్ జాదవ్, సేవాలాల్ కమిటీ అధ్యక్షులు బానోత్ హీరాలాల్, లైవ్ భద్రాద్రి జోనల్ ఇంచార్జీ బానోత్ బాలు నాయక్, బానోత్ దేవ్లానాయక్, గుగులోత్ శ్రీను, దారావత్ భద్రునాయక్, బానోత్ రూప్లానాయక్, వాంకుడోత్ గోపాల్, గుగులోత్ భీముడు, కేలోత్ రాములు, అజ్మీర నరేష్, భూక్యా శివ, వాంకుడోత్ గాంధీ, అజ్మీర ఈర్యనాయక్, బానోత్ రాములు, వాంకు డోత్ గాంధీ,కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ తదితరకులు పాల్గొన్నారు.

## నిర్భంధాలు ఎదిరించి పోరాడిన కార్యకర్త గంగాధరణి

### సంస్మరణ సభలో నివాళ్లు అర్పించిని నాయకులు

**కారేపల్లి, ఫిబ్రవరి19(జనంసాక్షి) :**



సీపీఐ(ఎం) ప్రజాపోరాటాలు ఓర్వలేని శక్తులు ఎన్ని నిర్భంధాలు భౌతికదాడులకు దిగిన వాటిని ఎదురించి పార్టీ అభివృద్ధి పాటుపడిన నిఖార్సైన కార్యకర్త గంగాధరణి నాగేశ్వరరావు అని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సీపీఐ(ఎం) కార్యదర్శి గంగాధరణి నాగేశ్వరరావు సంస్మరణ కార్యక్రమంలో బుధవారం కారేపల్లి మండలం విశ్వనాధపల్లిలో జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన వీరభద్రం మాట్లాడుతూ గంగాధరణి కుటుంబం సీపీఐ(ఎం) పెట్టని కోటగా నిలిచిందని కొనియాడారు. కడవరకు ఎర్రజెండా పట్టి పోరాడిన నాగేశ్వరరావు జీవితం స్పూర్తిదాయకమన్నారు. నాగేశ్వరరావు కుమారులు గంగాధరణి రవి, సతీష్ లకు సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, వల్లభనేని మురళి, ఎస్‌కే.సైదులు, ఇమ్మడి నరసయ్య, మేస్త్రి సైదులు, వడ్డే రవి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## పురోహితులకు పంచాంగాల అందజేత

**కారేపల్లి, ఫిబ్రవరి19 (జనంసాక్షి):**



కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాధపాలెం మండలాల అర్చక పురోహితులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాలను కారేపల్లికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి అందజేశారు. బుధవారం కారేపల్లి శివాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాసశర్మకు సురేందర్ రెడ్డి ఈ పంచాంగాలను అందజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అర్చక పురోహితులకు పంచాంగాలు బహుకరిస్తున్న సురేందర్ రెడ్డిని పురోహిత సంఘం నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలవలపల్లి వెంకటసురేష్ శర్మ, కార్యదర్శి గణపతిబోట్ల లక్ష్మీనారాయణశర్మ, పురోహితులు గోదావరి భువనేశ్వరి ఈశ్వర శాస్త్రి, కొండపల్లి శ్రీనివాస్ శర్మ, భైరవభట్ల సాయిరామశర్మ తదితరులు పాల్గొన్నారు.



## బంజారాల ఆరాధ్య దైవం

# సంతు సేవాలాల్

### మందుల సామేలు... ఎమ్మెల్యే

**తుంగతుర్తి ఫిబ్రవరి 19 (జనం సాక్షి)**
బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ ఒక గొప్ప సంఘసంస్కర్త అని స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవంలో పాల్గొని ప్రసంగించారు ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవాలాల్ మన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించిన మహనీయుడని అన్నారు ముఖ్యంగా బంజారాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశాడని అన్నారు ఆయన ఇతర కులాలకు ఆదర్శమూర్తిగా నిలిచాడని అన్నారు అందుకే రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు
మానవాళిని సన్మార్గంలో నడిపించేందుకు సంతు సేవాలాల్ బోధనలు అనుసరణీయమని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం సంతు సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శనీయమని అన్నారు ఆయన బోధించిన బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు నూతనకల్లు సొసైటీ చైర్మన్ జయసుధ. మండల పార్టీ నాయకుడు దొంగరి గోవర్ధన్. దాసరి శ్రీను బంజారాల నియోజకవర్గ గౌరవాధ్యక్షులు ధరావత్ జమిలాల్. గుగులోతు కాల్ రామ్. సేవాలాల్ అధ్యక్షులు సోమ్లా నాయక్. ఉపాధ్యక్షులు గుగులోతు రాజారామ్. ప్రధాన కార్యదర్శి భానుతు శ్రీను. సహాయ కార్యదర్శి కృష్ణ నాయక్. నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి

మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించేవారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్పూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహశీల్దార్లు పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ, వివేక్, ఎంపీడీవోలు విజయభాస్కర్ రెడ్డి, సుభాషిని, భారతి, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తావూరియ కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, గోవిందు, దసురు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు నిలయంగా రామన్నపేట

## ప్రభుత్వ ఆసుపత్రి



లోపలికి వస్తున్నాయని దీనివలన ప్రజల రోగాలు తగ్గేది పోయి కొత్త రోగాలు వచ్చే పరిస్థితి దాపురించిందని వారు అన్నారు. ఆసుపత్రి కి వచ్చే రోగుల సౌకర్యార్థం ఓ.పి రెండు కౌంటర్లు ఏర్పాటు చేయగా అందులో ఒక కౌంటర్ మాత్రమే ఓ.పి ఇస్తున్నారని అన్నారు. వెంటనే హాస్పిటల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆసుపత్రి సూపరిండెంట్ ఈశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పోగుల ఉపేందర్, బొడిగే వెంకటేష్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము, నాయకులు వాకిటి శ్రీను,రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం చేసిన యువకుడిపై కేసు

**కారేపల్లి, ఫిబ్రవరి19(జనంసాక్షి) :**
ప్రేమించి పెళ్ళిచేసుకుంటానని మోసం చేసిన యువకుడిపై బుధవారంకారేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన కిరణ్‌సాయి ప్రేమించి పెళ్లి చేసుకుంటానని రెండు ఏండ్లు వెంట పడ్డాడు. ఇప్పుడు పెళ్ళికి నిరాకరించటంతో పాటు, యువతి ఇంటి ఎదుట తన మిత్రులతో కలిసి గొడవ చేశాడు. దీంతో యువతి కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు మేరకు యువకుడితో పాటు గొడవు చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు.

## వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు : నాగిళ్ల మురళి





**నలగొండ టౌన్,ఫిబ్రవరి19,జనం సాక్షి**
వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు బి.రణధీవే అధ్యక్షతన టీఎన్జీవో భవనంలో జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి పాల్గొని మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎలాంటి సెలవులు లేకుండా నిరంతరం డ్యూటీకి అంకితం అవుతున్నారని ఆయన అన్నారు. వారుఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఐక్యంగా కృషి చేస్తామన్నారు. టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించడంతోపాటు క్యారియర్ గైడెన్స్ మోటివేషన్ క్లాసెస్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ వసతి గృహాలలో వర్కర్స్ సమస్య,భవనాల రిపేర్స్, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏ.సత్యనారాయణ, కోశాధికారి సైదా నాయక్,వసతి గృహ సంక్షేమ అధికారుల రాష్ట్ర సహాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర ఈసీ మెంబర్ వెంకటేశ్వర్ల టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు గామయ్య,రమ్య సుధా, అలీమ్, వసతి గృహ సంక్షేమ అధికారులు బాలకృష్ణ, లింగయ్య, యాదగిరి,జానీ మియా,సునీత, రామకృష్ణారెడ్డి,నుస్రత్ అలీ,విక్రమ నాయక్,శ్రీనివాస రెడ్డి, వీరాంజనేయులు, లక్ష్మయ్య, సోమేశ్వరి, వెంకట నరసమ్మ, సుమలత,సునీత,లక్ష్మీ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళిత,బహుజనులకు అన్యాయం చేస్తే భూ పోరాటం తప్పదు

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శేఖర్ రావు

**నేరేడుచర్ల,( జనంసాక్షి):**

దళిత,బహుజనులకు అన్యాయం చేస్తే మరో భూ పోరాటం తప్పదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని ఫత్తె పురం గ్రామంలో సర్వే నెంబర్లు 258,249లో దళితులకు, బహుజనులకు నిర్మించిన ఇళ్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత 70 సంవత్సరాల క్రితం సిపిఎం పోరాట ఫలితంగా ఇండ్ల స్థలాల కోసం పేదల సేద్యం కోసం దానం చేశారని, అట్టి భూమిని తిరిగి బలవంతంగా తీసుకోవాలని చూడడం సరి కాదన్నారు. ఈ రెండు సర్వే నెంబర్లలో దళితులకు 150 ఇండ్లు నిర్మించి 70 సంవత్సరాలు అవుతుందన్నారు. 1986 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వంలో 70 ఇండ్లు నిర్మించారని, 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం 80 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చారని తెలిపారు.అప్పటినుండి వారు నివాసం ఉంటూ గ్రామపంచాయతీ రికార్డులలో దళితులు, బహుజనులు ఇంటి పనులు కడుతున్నారని, కరెంటు మీటర్లు ఉన్నాయన్నారు. ఈ 70 సంవత్సరాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల కేటాయించి సిసి రోడ్లు, సిసి డ్రైనేజీలు నిర్మించారని తెలిపారు. రెండు అంగన్వాడీ కేంద్రాలు, ఒక ప్రైమరీ స్కూలు,



రామాలయం, వాటర్ ట్యాంకులు ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు.గ్రామ రికార్డులలో దళితుల, బీసీల పేర్ల మీద రికార్డులో నమోదయ్యాయిని ఇక్కడ నివాసం ఉంటున్న వారు నిరుపేద దళితులని తెలిపారు.258 సర్వేనెంబర్ లో 18 ఎకరాల 14 గుంటల భూమి, 249 సర్వే నెంబర్ లో
రెండు ఎకరాల భూమిని ఫత్తేపురం గ్రామ వాసి ధార కేశవరావు మనమరాలు ప్రమీలమ్మ,సంజీవమ్మ, సుమారు 27 ఎకరాల భూమిని నిరుపేద దళిత, బహుజనులకు ఇళ్ల స్థలాలకు, సాగుభూములకు దానం చేశారన్నారు. అప్పుడు దానం చేసిన భూమిని నేడు ఆయన కుమారుడు రాధాకృష్ణ దళిత బహుజనులకు నోటీసులు ఇప్పించడం సరైన చర్య కాదన్నారు. అధికారులు స్పందించి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. దళితులకు అన్యాయం చేయాలని చూస్తే మరో సాయుధ పోరాటం, భూ పోరాటం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వెంటనే ఈ చర్యలను మానుకోవాలని కోరారు. భూములను సందర్శించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేష్, సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు, మండల నాయకులు మచ్చ సోమయ్య, ఆరే వెంకటయ్య, శ్రీధర్, దేవయ్య, సిరికొండ శ్రీను, సైదులు,వెంకయ్య, బిక్షం, మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, కళావతి, సత్యం,భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.



# జిల్లా విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి జహాంగీర్

**రామన్నపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**

ఫిబ్రవరి 25న వలిగొండలో జరిగే సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశం జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహాంగీర్ అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ చేయడం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరారు. నిరంతరం ప్రజలకు,కార్మిక,కర్షకులకు అందుబాటులో ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ఉద్యమిస్తున్నారు.కావున మండల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పార్టీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బలుగూరి అంజయ్య,బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో.. ఎస్ టి ఓ కార్యాలయం..

◆పైపేచ్చులు మీద పడడంతో.. భయం భయంతో ఉద్యోగులు.. ◆చెట్టుకింద విధులు నిర్వర్తిస్తున్న ఎస్ టి ఓ..

**తుంగతుర్తి ఫిబ్రవరి 19 (జనంసాక్షి)**

**ఏ క్షణం పై పేచ్చులు ఊడి తమపై పడతాయో అంటూ భయం భయంతో కార్యాలయంలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల పైపెచ్చులు పూడి రాలి కింద పడుతున్నాయి. దీంతో సిబ్బంది కార్యాలయంలో కూర్చొని విధులు భయభయంగా నిధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో ఏకంగా ఎస్ టి ఓ కార్యాలయం ముందున్న చెట్టు కిందనే ఎస్ టి ఓ అధికారి విధులు నిర్వర్తిస్తుండటం విశేషం.**









నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ టి ఓ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15 లక్షల నిధులు వెచ్చించి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 2020 సంవత్సరంలో నూతన భవనాన్ని నిర్మించారు. భవనాన్ని నిర్మించి న సంబంధిత గుత్తేదారు నూతన భవనాన్ని నిర్మించి నిధులు సరిపోకపోవడంతో ఫ్లోరింగ్ చేయలేదు దీంతో నూతన ఎస్టీఓ కార్యాలయం భవనం పనులు అర్ధాంతరంగా నిలిచాయి అప్పటినుండి నూతన భవనం నిరుపయోగంగా మారింది. కానీ అప్పటినుండి ఫ్లోరింగ్ చేసేందుకు నిధులు కేటాయించాలని సంబంధిత కాంట్రాక్టర్ అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయింది. 2020లో నిర్మించిన నూతన ఎస్ టి ఓ కార్యాలయం ఇప్పటివరకు ప్రారంభోత్సవానికి నోచుకోక ఉత్సవ విగ్రహంగా మారింది. అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఎస్టీఓ కార్యాలయం శిథిలమైన భవనములోనే బిక్కుబిక్కుమంటు ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్షణము పై పెచ్చులు ఊడి



తమపై పడతాయో అని క్షణక్షణం యుగముల విధులు నిర్వహిస్తున్నారు పలు పనులు నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు కూడా బిక్కుబిక్కుమంటూ కార్యాలయం లోనికి ప్రవేశిస్తున్నారు శిథిలమైన ఎస్టిఓ కార్యాలయ భవనం కేవలం రెండు గదులు మాత్రమే ఉండడంతో సంబంధిత శాఖల ఫైళ్ళు బీరువాలు అడ్డగోలుగా దర్శనమిస్తున్నాయి. మరోవైపు విద్యుత్ తీగలు బయటికి వచ్చి వేలాడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా నిర్మించిన నూతన ఎస్ టి ఓ కార్యాలయ భవనానికి నిధులు వెచ్చించి కార్యాలయాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని నియోజకవర్గ పలు మండలాల ఉద్యోగులు ప్రజలు కోరుతున్నారు.

**నిమ్మల వెంకన్న.. ఎస్ టి ఓ వివరణ....**

గత పది రోజుల కిందనే తాను ఎస్ టి ఓ గా పదవీ బాధ్యతలు చేపట్టానని కార్యాలయం మొత్తము పై పెచ్చులు ఊడి తమపై పడుతున్నాయని తెలిపారు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు త్వరలో కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక

# హాజరత్ అబ్బాస్ దర్గా..

**ఈనెల 21 నుండి 23 వరకు 56వ ఉర్సు ఉత్సవాలు..**

**ఉత్సవాలకు ముస్తాబవుతున్న దర్గా...**

**శ్రీ మక్కా మహేశ్వర స్వామి కళ్యాణం..**

**చింతపల్లి, ఫిబ్రవరి 19(జనం సాక్షి)**

జిల్లా లో రెండో జానపహాడ్గా, హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలిచే హజరత్ ఉర్సు ఉత్సవాలకు దర్గా ముస్తాబైవుతుంది. చింతపల్లి మండలం పీకే మల్లేపల్లిలో గల ఈ దర్గాలో ఉత్సవాలు శుక్ర ,శని, ఆదివారం మూడు రోజులు ఉత్సవాలు. ఒకవైపు ఉర్సు.. మరొకవైపు శ్రీ మక్కా మహేశ్వర స్వామి కళ్యాణం ..పలువురు ప్రముఖులు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు...మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు అని దర్గా నిర్వాహకులు, దర్గా ముత్తావలి. మహమ్మద్.చాంద్ పాషా, దర్గా కమిటీ చైర్మన్ కె.వి. రమేష్ రాజు అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా భక్తుల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇట్టి ఉరుసు 56వ దని, అదేవిధంగా వేలాదిమందికి 40 వ అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 21వ తేదీ శుక్రవారం నాడు జనాబ్ ముత్తావలి . మహమ్మద్ .చాంద్ పాషా ఇంటి నుండి గంధం ఊరేగించుకుంటూ వచ్చి ఉదయం ఐదు గంటలకు దర్గా వరకు వస్తుందని వారు తెలిపారు అనంతరము ప్రత్యేక ప్రార్ధనలు చేస్తామని ఆయన తెలిపారు.. 21వ తేదీ శుక్రవారం ,22 శనివారం, 23వ తేదీ ఆదివారం 3 రోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. శనివారం, ఆదివారం వేలాది మంది భక్తులు వస్తారని వారికి అన్ని వసతులు, సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. 22వ వార్షికోత్సవం సందర్భంగా 22వ తేదీ శనివారం ఓం శ్రీ మక్క మహేశ్వర స్వాములవారికి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దర్గా కమిటీ సభ్యులు ముత్తావలి . మహమ్మద్ . పాషా, చైర్మన్ కె.వి..రమేష్ రాజు , కమిటీ సభ్యులు సయ్యద్ పాష ,యూసుఫ్ పాషా ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భం గా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా దర్గా, ఆలయ కమిటీ కోరిక మేరకు నాంపల్లి సీఐ .నవీన్ కుమార్ ,చింతపల్లి ఎస్సై .బి.యాదయ్య పరిసరాలను పరిశీలించారు. కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు.



# ఏజెన్సీలో రోటరీ సేవలు అభినందనీయం

## 30 మందికి కుట్టు మిషన్ల పంపిణీ : భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**
భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ ద్వారా ఎంతో మంది సేవలు పొందుతున్నారని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో భద్రాచలం పట్టణంలోని 30 మంది మహిళలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ భద్రాచలం, బూర్గంపాడు పరిసర ప్రాంతాలలో ఆర్వో ప్లాంట్లను నిర్మించి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారని, అద్భుతమైన సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ నిర్వహిస్తుందని ఆయన ప్రశంసించారు. భద్రాచలం లో విపత్తుల సంభవించినప్పుడు ప్రభుత్వాలతో పనిలేకుండా స్వచ్ఛంద సంస్థలే ముందుకు వచ్చి అనేక రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే వైద్య శిబిరాలు నిర్వహిస్తూ మందులు, నిత్యవసర వస్తువులను అందించటం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో రోటరీ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని కూడా ఉండేలాగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, సెక్రటరీ ధనకొండ రాఘవయ్య, ధనకొండ ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, బంబోతుల రాజీవ్, అరికెల తిరుపతిరావు, రోటర్ క్లబ్ సభ్యులు బాచినేని రామకృష్ణ, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిలో పడిపోయిన బంగారపు గొలుసు

## వెతికి బాధితులకు అప్పగించిన గజ ఈత గాళ్ళు..

**భద్రాచలం, ఫిబ్రవరి 19 (జనం సాక్షి):**
భద్రాద్రి రామయ్యను దర్శించుకునేందుకు ఖమ్మం నుంచి వచ్చిన సురేంద్ర కుటుంబ సభ్యులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ క్రమంలో సురేంద్ర మెడలో ఉన్న బంగారు గొలుసు జారి గోదావరిలో పడిపోయింది. సురేంద్ర దంపతులు బంగారపు గొలుసు కనపడకపోవడంతో సమీపంలో ఉన్న గజ ఈత గాడు ప్రసాద్ టీంకు తెలపడంతో ఆ బంగారపు గొలుసులు వెతికి పోగొట్టుకున్న సురేంద్రకు భద్రంగా అప్పగించారు. దీని విలువ రూ. 1.20 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రసాదును అతని టీం ను బాధితులు అభినందించారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 19 ( జనంసాక్షి ) :**



మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి పురస్కరించుకొని పట్టణంలో బుధవారం శివాజీ యువదళ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ శోభాయాత్ర విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ పాల్గొని శివాజీ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ దేశం కోసం, ధర్మం కోసం అనే నినాదంతో ముందుకెళ్లాలని సూచించారు. ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో శివాజీ యువదళ్ సభ్యులు ముడిగ శేఖర్ యాదవ్, భూతరాజు భరత్ కుమార్, కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, గోపి, అంజన్, మల్లేష్ యాదవ్, బావండ్ల సాయి, నాగరాజు నాయక్, సురేష్ నాయక్, నాని, మహేష్, ప్రవీణ్, చందు, ఉదయ్, మధు, నాగ, ఆకాష్, అంజి, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# పదిలో 100% ఉత్తీర్ణత సాధించాలి

## కేజీబీవీ విద్యార్థులకు సూచన

## చంద్రుగొండ మండలంలో ఎమ్మెల్యే జారే పర్యటన

**చంద్రుగొండ, ఫిబ్రవరి 19( జనం సాక్షి):**
కస్తూర్బా గాంధీ విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని అశ్వరావుపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో ముగిసిన సమ్మక్క సారలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొజిని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు మసీదును సందర్శించి ముస్లిం మైనార్టీల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ. 19.10 లక్షల విలువగల గంజాయి పట్టివేత..

## సుమారు 64 కేజీల గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ శాఖ

## టాటా సఫారీ వాహనం, చరవాణి స్వాధీనం..

## ఒక వ్యక్తి అరెస్ట్..



**మణుగూరు, ఫిబ్రవరి 19 (జనం సాక్షి):**
ఆంధ్ర-ఒరిస్సా బోర్డర్ నుంచి బెంగళూరు కు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులను కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, మణుగూరు ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మణుగూరు మండలంలోని రథం గుట్ట అర్బన్ పార్క్ వద్ద బుధవారం తనిఖీలు నిర్వహించగా టాటా సఫారీ కారు లో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి బెంగళూరు కు టాటా సఫారీ కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు. అందులో సుమారు 64 కేజీ ల గంజాయి ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. గంజాయి తో పాటు టాటా సఫారీ వాహనం, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకుని, వ్యక్తిని అరెస్ట్ చేశామని తెలిపారు. అరెస్టైన వ్యక్తి కేరళ కు చెందిన మహ్మద్ జమీర్ గా తెలిపారు. స్వాధీన పరచుకున్న గంజాయి విలువ రూ. 19.10 లక్షలు గా ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరమ్ చంద్ తెలిపారు. గంజాయి పట్టుకున్న వారిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి, ఖమ్మం డివిజన్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, కొత్తగూడెం ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య అభినందించారు. ఈ తనిఖీల్లో సీఐ రాజిరెడ్డి, ఎస్.ఐ లు గౌతమ్, కిషోర్ బాబు, సిబ్బంది హాబీబ్ పాషా, వెంకట నారాయణ, సుమంత్, ప్రసన్న, శ్రీను, ఆంజనేయులు, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.






# దేవి సడాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పాయం

## ఆదివాసి సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు

పినపాక, ఫిబ్రవరి 19(జనం సాక్షి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక గ్రామంలో సంక కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతర మహోత్సవానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం శ్రీ దేవి సడాలమ్మ తల్లి గద్దెలకు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పినపాక గ్రామంలో సంక వారి కుటుంబ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతరలో పాల్గొని సడాలమ్మా తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. సడాలమ్మా తల్లి దీవెనలు ఈ పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కలిగి ఉండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథ, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పినపాక శ్రీ దేవి సడాలమ్మా తల్లి ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా చత్రపతి శివాజీ జయంతివేడుకలు





**కల్లూరు ఫిబ్రవరి 19(జనంసాక్షి)**
హిందూ హృదయ సామ్రాట్ భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను హిందూ సోదరులు శివాజీ యువ సైన్యం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కల్లూరు లోని సంతాన వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద నుంచి చత్రపతి శివాజీ రూపంతో ముద్రించిన కాషాయ జండాలను ద్విచక్ర వాహనాలకు కట్టుకొని పట్టణంలోని నేషనల్ హైవే ప్రధాన రహదారి మీదగా పలు పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ కి జై హైందవ ధర్మ పరిరక్షణ వర్ధిల్లాలి అంటూ హిందూ సోదరులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైందవ ధర్మ రక్షణ హిందూ సోదరులు , విశ్వహిందూ పరిషత్ నాయకులు బొడ్డు కృష్ణయ్య ,మేకల కృష్ణ, తుమ్మలపూడి పెద్ద పుల్లారావు, సంతాన వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు, , పానుగంటి కృష్ణయ్య, బుర్రి వెంకటరామయ్య,కిష్టంశెట్టి నరసింహారావు, పసుపులేటి సుబ్బారావు, వేముల కృష్ణ .తదితరులతోపాటు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన హిందూ సోదరులు పాల్గొన్నారు.